సాయి సూర్య TV

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
www.saisuryaa.com




ప్రచురణ: హైదరాబాద్, సంపుటి : 01 సంచిక : 42 ఎడిటర్ : పాలగోని రాజేష్ బుధవారం 07 మే-2025 పేజీలు : 8 వెల : 4-00



# ఆర్టీసీ సమ్మె వాయిదా

- ముగ్గురు ఐఎఎస్‌లతో కమిటీ
- మంత్రి పొన్నంతో చర్చల అనంతరం జెఎసి వెల్లడి

2

హైదరాబాద్,మే6
తెలంగాణలో ఆర్టీసి సమ్మె వాయిదా పడింది. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో జరిపిన చర్చలు సఫలం కావడంతో ఆర్టీసి కార్మిక సంఘాల నేతలు సమ్మెను వాయిదా వేస్తున్నట్లు- ప్రకటించారు. రేపటి నుంచి రాష్ట్రంలో సమ్మె చేయనున్నట్లు- కార్మిక సంఘాలు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రభుత్వం చర్చలకు పిలుపునివ్వడంతో మంగళవారం తమ సమస్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ తో కార్మిక సంఘాల నేతలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి దృష్టికి తమ సమస్యలను తీసుకెళ్లారు. పలు సమస్యలపై చర్చించారు. అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ.. సమ్మె ఆలోచన విరమించుకోవాలని కార్మిక సంఘాల నేతలకు విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ ఖేల్ ఖతం.. దుకాణం బంద్

-ప్రభుత్వాన్ని నడిపే స్థితిలో లేని రేవంత్
-ఆయన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమన్న బండి



రాజన్నసిరిసిల్ల,మే6
ఇచ్చిన హామీలను నెరవేర్చలేక కాంగ్రెస్ చేతులెత్తేసిందని, సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేపీ నేత, కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. సిఎం రేవంత్ వ్యాఖ్యలతో ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ఖేల్ ఖతం, దుకాణ్ బంద్ అంటూ బండి సంజయ్ వ్యాఖ్యానించారు. సీఎం స్వయంగా చేసిన వ్యాఖ్యలే వారి వైఫల్యానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో రైతులకు ఇచ్చిన హామీలన్నీ గాలికొదిలేశారని బండి సంజయ్ ధ్వజమెత్తారు. వృద్ధులకు రూ.4 వేల పింఛన్, మహిళలకు నెలనెలా రూ.2,500, తులం బంగారం వంటి హామీలు నేరవేర్చని ప్రభుత్వం, నిరుద్యోగులకు వాగ్దానం చేసిన రూ.4,000 భృతి కూడా ఇవ్వడం లేదన్నారు.

2



# నగరంలో మరోమారు హైడ్రా దాడులు

ఉదయం నుంచే మూడు భారీ బుల్డోజర్ల సహాయంతో కూల్చివేతల పక్రియ ప్రారంభమైంది. పోలీసులు ఘటనా స్థలంలో బందోబస్తును ఏర్పాటు చేసి, ఎవరికీ లోపలికి వెళ్లేందుకు అనుమతించలేదు. ఈ కూల్చివేతలు ఫెర్టిలైజర్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎంప్లాయిస్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ- లేఅవుట్ పరిధిలో నిర్వహించబడ్డాయి. సంబంధిత లేఅవుట్‌కు ప్రభుత్వ అనుమతులు లేకుండానే రోడ్లు, పార్కులు వంటి ఉమ్మడి భూములపై ఆక్రమణలు జరిగాయని తెలుస్తోంది. రోడ్లను ఆక్రమించి నిర్మించిన గదులు, రెస్టారెంట్లు-, ఫుడ్ కోర్టులు వంటి కట్టడాలను హైడ్రా అధికారులు తొలగించారు. ఈ సందర్భంగా పలువురు ప్లాట్ యజమానులు తమ స్థలాలు కనబడకుండా అక్రమ నిర్మాణాలు చేసినట్టు- ఆరోపిస్తూ ఫిర్యాదు చేశారు. అనుమతులు లేకుండా నిర్మించిన వంటగదులు, రెస్ట్‌రూములు, మినీ హాల్ వంటి నిర్మాణాలన్నీ హైడ్రా అధికారుల పర్యవేక్షణలో కూల్చివేశారు. అంతే కాకుండా, జీ ప్లస్ 2 అంతస్థుల్లో నిర్మించిన మూడు ఐరన్ షెడ్లు కూడా తొలగించబడ్డాయి. అదనంగా లేఅవుట్‌ను ఆక్రమించి వేసిన రేకుల ఫెన్సింగ్‌ను కూడా అధికారులు తొలగించారు. నగర శ్రేయస్సు కోసం, భవిష్యత్తులో ఇటువంటి అక్రమ నిర్మాణాలకు తావు లేకుండా ఉండేందుకు ఈ చర్యలు తీసుకుంటు-న్నట్లు- అధికారులు పేర్కొన్నారు. శాసనానుగుణంగా మాత్రమే నిర్మాణాలు చేపట్టాలని, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇకపోతే రాజేంద్రనగర్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లిలో కూడా కూల్చివేతలు చేపట్టింది . స్థానిక ఇందిరా గాంధీ సొసైటీలో ఆక్రమణలను తొలగించారు హైడ్రా అధికారులు. రోడ్డును ఆక్రమించి ప్రహరీగోడ నిర్మించటంతో రాకపోకలకు ఇబ్బందిగా మారిందని హైడ్రకు ఫిర్యాదు చేశారు స్థానికులు. స్థానికుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు. పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలు చేపట్టారు అధికారులు. ఈ క్రమంలో హైడ్రా అధికారులతో వాగ్వాదానికి దిగారు ఆక్రమణదారులు.ప్రహరీగోడ నిర్మించిన స్థలం తమదే అంటూ అధికారులతో వాగ్వాదానికి దిగారు ఆక్రమణదారులు. దీంతో ఘటనాస్థలం దగ్గర ఉద్రిక్తత నెలకొంది.

# రేవంత్ రెడ్డివి దివాళాకోరు రాజకీయం

రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న తీరు ఆయన పాలనాపరమైన అనుభవ లేకపోయినదాని సూచనగా ఉందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ప్రజలను మోసం చేసే అబద్ధాలుగా తేలిపోయాయని, తాము ఎప్పటి నుంచో ఢిల్లీ పార్టీలను నమ్మరాదని చెబుతున్నామని, రేవంత్ రెడ్డి మాటలు దివాలా కోరి వానిలా ఉన్నాయని చెప్పారు. ప్రస్తుతం ప్రభుత్వ అధికారం ఉన్నప్పటికీ, పలు హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. కేటీ-ఆర్ ప్రకారం, ఉద్యమ సమయంలో ఉద్యోగ సంఘాలు, ముఖ్యంగా కవేక్షలు కీలకంగా కదం తొక్కాయి. వారి పోరాటం వల్లే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని తెలిపారు. రాష్ట్రం ఏర్పడ్డ వెంటనే ఉద్యమ నేతలకు గౌరవంగా ఉన్నత జీతాలు కల్పించామన్నారు. రేవంత్ రెడ్డి ఉద్యమంలో భాగం కాలేదని, ఉద్యమ ద్రోహిగా వ్యవహరి స్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేసిన అప్పు మొత్తం 4.15 లక్షల కోట్లకే పరిమితమని, ప్రభుత్వం నుండి విరమించిన సమయంలో ఆదాయం నెలకు 18 వేల కోట్లు- ఉందని వివరించారు. ఇప్పుడూ అదే ఆదాయం వస్తున్నా, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించలేకపోతోందని విమర్శించారు. కాంగ్రెస్ నేతలు శ్వేతపత్రాలు విడుదల చేస్తూ అప్పు లెక్కల్ని గందరగోళంగా మార్చుతున్నారని, ఒకసారి 6 లక్షల కోట్లు-, తర్వాత 8.29 లక్షల కోట్లు- అన్నారు అంటూ లెక్కల్లో అస్పష్టత ఉన్నదని చెప్పారు. రైతుబంధు, విద్యుత్ సరఫరా, నీటి కొరత వంటి అంశాల్లో కేసీఆర్ హయాంలో స్థిరత ఉందని, ఇప్పుడు అన్ని రంగాల్లో సంక్షోభం నెలకొంది. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని అస్తవ్యస్తం చేశారని విమర్శలు గుప్పించారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పి, ఇప్పుడు వారినే ప్రజల ముందుకు విలన్లుగా చూపించే ప్రయత్నం చేస్తున్నారని కేటీ-ఆర్ వ్యాఖ్యానించారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా గాడిలో పెట్టిన కేసీఆర్ పాలన తరువాత ఇప్పుడు విపరీత పరిస్థితులు నెలకొన్నాయని, ప్రజలు ఈ పరిస్థితిని గమనిస్తున్నారని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

# రాజ్యాంగం విలువలు, హక్కుల పరిరక్షణకు ఉద్యమించాలి.



(సంగారెడ్డి సూర్య టుడే ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ఉద్యోగ ప్రజా వ్యతిరేక విధానాలను ఐక్యంగా తిప్పికొట్టాలని, రాజ్యాంగం విలువలు హక్కులను రక్షించుకునేందుకు ఉద్యమించాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ అన్నారు..కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు చేపట్టిన మే 20 దేశవ్యాప్త సమ్మెకు సామాజిక తరగతుల ప్రజలు సంఘీభావ మద్దతు ఇవ్వాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం సంగారెడ్డి లోని సుందరయ్య భవన్లో సంఘం జిల్లా కార్యదర్శి పి అశోక్ అధ్యక్షతన జరిగింది..ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక ఉద్యోగ కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్పొరేట్ అనుకూల మతోన్మాద చర్యలను మరింత దూకుడుగా అమలు చేస్తుందని అన్నారు కార్మిక వర్గం సమరసిల పోరాటాలతో 100 సంవత్సరాల్లో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో కార్మికులకు వ్యతిరేకంగా 4 లేబర్ కోడ్ లను ముందుకు తెచ్చిందని అన్నారు. ఇప్పుడు కార్మికుల హక్కులను పూర్తిగా హరించే ప్రయత్నం చేస్తుందని అన్నారు కేంద్ర బడ్జెట్లో కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కేటాయింపులు చేసిందని సామాజిక సంక్షేమానికి కోతలు పెట్టిందని సామాన్యులపై భారాలు మోపిందని కార్పొరేట్ గుప్త సంస్థలకు పెట్టుబడుదారులకు వేల కోట్లు రైతులు ప్రకటించిందని అన్నారు ఉపాధి నిరుద్యోగం అధిక ధరలు ఆకలి అసమానతలు ఆరోగ్య రక్షణ లాంటి ప్రాథమిక సమస్యలను పట్టించుకోవడంలేదని అన్నారు. ఈ సమస్యలను మరింత తీవ్ర రూపం దాల్చే ఆర్థిక విధానాలను అమలు చేస్తుందని అన్నారు భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను కేంద్ర ప్రభుత్వం దాడి చేస్తుందని అన్నారు కేంద్రంలోని బిజెపి అనుసరిస్తున్న ఆర్థిక విధానాల వల్ల 5శాతం ఉన్న పెట్టుబడుదారుల వద్ద 70% సంపద పోగుపడిందని, 50 శాతం ప్రజల వద్ద కేవలం 3శాతం మాత్రమే ఆదాయం ఉన్నదని 17శాతం పేదరికం పెరిగిందని ద్రవ్యాలను పెరిగిందని నిత్యవసర సరుకులు ధరలు పెద్ద ఎత్తున పెరగడంతో కార్మికులు పరిషకుడు పేద ప్రజలు జీవితాలను అతలాకుతలం చేస్తుందని అన్నారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన 78 సంవత్సరాల తర్వాత కూడా రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు ముప్పు వాటిల్లింది అన్నారు కార్పొరేట్ ప్రయోజనాల తప్ప కార్మికులు ఉద్యోగులు రైతులు వ్యవసాయ కూలీలు చేతివృత్తుదారులు తరగతుల గురించి కేంద్ర బిజెపి ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితిలో లేదని అన్నారు నాలుగు లేబర్ కోళ్లను అమల్లోకి తెచ్చి ఎనిమిది గంటల పనిని చట్టబద్ధం చేయాలని చూస్తుందని అన్నారు సామాజిక భద్రత పథకాలకు నిధులు తగ్గించిందని కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ కఠినతరం చేసి, కార్మిక సంఘాలను రద్దు చేసేందుకు బరితెగించిందని అన్నారు. ఉమ్మడి బేర సారాల హక్కులను తొలగిస్తుందని అన్నారు పని స్థలాల వద్ద గేటు మీటింగ్లు కరపత్రాలు పంపిణీ వంటి వాటిని సైతం నిషేధించడం, రాజ్యాంగం కల్పించిన హక్కులను తుంగలో తొక్కడమే అన్నారు. ప్రభుత్వ విద్యా వైద్యం గ్రామీణ ఉపాధి పథకం ఐసిడిఎస్ వంటి పథకాలకు బడ్జెట్లో కోతపెట్టిందని అన్నారు గత 10 సంవత్సరాల కాలంలో 16 లక్షల కోట్లు కార్పొరేట్లకు పన్నులను మాఫీ చేసిందని, వేలకోట్ల బ్యాంకు రుణాలను రద్దు చేసిందని అన్నారు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మోడీ ఉన్న ఉద్యోగాల ఊడదీసిందని అన్నారు. ప్రజల ఆస్తిగా ఉన్న రైల్వే రోడ్డు ఎయిర్ లైన్ పోర్టులు టెలికం వంటి మౌలిక రంగాలను నేషనల్ మానిటైజేషన్ పైపులైన్ పేరా కార్పొరేటర్ అప్పనంగా కట్టబెట్టిందని అన్నారు. నేషనల్ ఎస్సెట్ మానిటైజేషన్ పైపులైన్ పేరుతో లక్షల ఎకరాల భూములను కార్పొరేట్ కంపెనీలకు కారు చౌకగా కట్టబెట్టారని అన్నారు మైన్స్ డిఫెన్స్ అంతరిక్ష పరిశోధన వంటి వాటిలోకి ప్రవేటు బాలస్వామి కల్పిస్తూ దేశ భద్రతకు ప్రమాదం చేస్తున్నారని అన్నారు ఇన్సూరెన్స్ రంగంలో 100% ఎఫ్డిఐ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి అనుమతి ఇచ్చిందని అన్నారు. గ్రామీణ ఉపాధి పథకం ద్వారా వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 200 రోజుల పని దినాలు రోజుకు 600 రూపాయలు కూలీ నిర్ణయించాలని పోరాడుతున్న కేంద్ర ప్రభుత్వం పట్టించుకోని పరిస్థితులు లేదని అన్నారు. వ్యవసాయ రంగం పూర్తిగా సంక్షేమంలోకి కేంద్రం ప్రభుత్వం నెట్టుతుందని అన్నారు రైతాంగానికి కనీసం మద్దతు ధర ఇవ్వడం లేదని, రుణమాఫీ చేయలేదని సాగునీటి వనరులు పెంచలేదని, ఎరువులు పురుగు మందులపై సబ్సిడీ ఇచ్చిన బ్లాక్ మార్కెట్ అరికట్టడంలో విఫలమైందని అన్నారు ప్రతి సంవత్సరం నాలుగు వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. దేశవ్యాప్తంగా దళితులు గిరిజనులు బలహీన వర్గాలు మైనార్టీలు మహిళలపై పెద్ద ఎత్తున దాడులు అత్యాచారాలు హత్యలు జరుగుతున్న వీటిని అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు.

కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు చేపట్టి చేపట్టిన దేశవ్యాప్త సమ్మెకు సంఘీభావంగా సామాజిక తరగతులు దళితులు గిరిజనులు వెనుకబడిన తరగతులు మైనార్టీలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు..ఈ సందర్భంగా యు టీ ఎఫ్ జిల్లా కార్యదర్శి బి. సాయిలు సామజికొద్యమా సీనియర్ నాయకులు నాగయ్య, మల్లయ్య, అంబేద్కర్ స్టడీ ఫోరం జిల్లా అధ్యక్షులు న్యాయవాది దర్శన్ ఆల్ ఇండియా అంబేద్కర్ జిల్లా కార్యదర్శిప్రవీణ్,టీడబ్లుజేయఫ్ కృష్ణ, పి ఎన్ ఎం జిల్లా నాయకులు యేసు ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు మహేష్, సామజికొద్యమా యువ నాయకులు అనిల్, పోతురాజ్ పవన్, డి వై ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాలరాజు లు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాజయ్య, నాయకులు విఠల్, ఎం బి సి నాయకులు హనుమంతు, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం. శివకుమార్, జిల్లా కమిటీ సభ్యులు దివాకర్, దత్తు, ఎస్ఎఫ్ ఐ జిల్లా నాయకులు అర్జున్ తదితరులు పాల్గొన్నారు

# ఆర్టీసీ సమ్మె వాయిదా

దసమ్మెకు వెళ్లి ప్రజలకు ఇబ్బంది కలిగించవద్దని కోరారు. ఇప్పుడిప్పుడే సంస్థ కోలుకుంటుందని.. సమ్మె చేస్తే నష్టం జరుగు తుందని చెప్పారు. కార్మికుల సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్తామని మంత్రి పొన్నం హామీ ఇచ్చారు. త్వరలోనే కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని మంత్రి చెప్పడంతో తాత్కాలికంగా సమ్మెను వాయిదా వేస్తున్నట్లు కార్మిక సంఘాల నేతలు వెల్లడించారు. నేటి నుంచి సమ్మె చేయాలని నిశ్చయించుకున్న ఆర్టీసీ జేఏసీ నాయకులతో రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ జరిపిన చర్చలు సఫలమయ్యాయి. జేఏసీ నేతల డిమాండ్లను సమ్మతి తెలపడంతో ప్రస్తుతానికి సమ్మె విరమించుకున్నట్లు వారు ప్రకటించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ముగ్గురు ఐఏఎస్ అధికారులతో కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో లోకేశ్ కుమార్, కృష్ణభాస్కర్, నవీన్ మిత్తల్ ఉంటారు. కమిటీ- ఉద్యోగ సంఘాలతో చర్చించి వారంలోగా పరిష్కారం చూపాలని సర్కార్ ఆదేశాలిచ్చింది. తమ డిమాండ్లను తీర్చకపోతే ఈ నెల మే 7వ తేదీ నుంచి సమ్మెకు దిగుతామని ఆర్టీసీ జేఏసీ నేతలు ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో వెంటనే ఆర్టీసీ యాజమాన్యం ఉద్యోగులకు బహిరంగ లేఖ రాసింది. ఇప్పుడిప్పుడే ఆర్థికంగా పుంజుకుంటు-న్న ఆర్టీసీని సమ్మె ద్వారా దెబ్బతీయవద్దని కోరింది. అలా కాకుండా మొండిగా సమ్మెకు దిగితే మాత్రం కఠిన చర్యలు తప్పవని కూడా హెచ్చరించింది. ఎస్మా చట్టం ప్రకారం ఆర్టీసీలో సమ్మెలు చేయడం నిషేధం. ఇదిలా ఉంటే, మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ ఉద్యోగులతో జరిపిన చర్చలు విజయవంతమయ్యాయి. తమ డిమాండ్లకు మంత్రి సానుకూలంగా స్పందించడంతో ఉద్యోగ సంఘాలు సమ్మెను వాయిదా వేసుకున్నాయి. ఆర్టీసీ జేఏసీ నేతలు సమ్మె వాయిదా వేస్తున్నట్లు- సచివాలయం మీడియా పాయింట్ వద్ద వెల్లడించారు. ప్రభుత్వంతో సుదీర్ఘంగా జరిపిన చర్చలు సఫలమయ్యామని ప్రకటించారు. పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ కోదండరాం, సీపీఐ ఎమ్మెల్యే సాంబశివరావులతో అనేక అంశాలపై చర్చించినట్లు- పేర్కొన్నారు. ఆర్టీసీ యూనియన్ లపై ఆంక్షల తొలగింపు, అన్ని కేటగిరీల్లో ఖాళీ భర్తీ, గుర్తింపు ఎన్నికల నిర్వహణ, కారుణ్య నియామకాలు , ఉద్యోగ భద్రతపై సర్క్యూలర్, నేరుగా ఆర్టీసీకే ఎలక్ట్రిక్ బస్సులు, 2025 నుంచి రి-టైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ చెల్లింపులు, 2017లో రిటైర్ అయిన వారికి వేతన సవరణ ప్రకారం బెనిఫిట్స్ వంటి డిమాండ్లపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు- తెలిపారు. అలాగే 2019 లో సమ్మె కాలంలో ఉద్యోగులపై వేసిన పోలీస్ కేసులను మాఫీ, ప్రభుత్వంలో ఆర్టీసీ కార్మికుల విలీనం చేయాలని కోరినట్లు- వెల్లడించారు. తమ అని డిమాండ్లను విడతల వారీగా పరిష్కరిస్తామని సర్కార్ హామీ ఇచ్చిందని పేర్కొన్నారు.

# మెట్రో ఛార్జీల పెంపునకు రంగం సిద్ధం

హైదరాబాద్,మే6(ఆర్ఎన్ఎ):హైదరాబాద్ మెట్రో రైలు ఛార్జీలను పెంచే అవకాశాలపై తాజాగా సంకేతాలు వెలువడ్డాయి. మెట్రో వర్గాల సమాచారం ప్రకారం, మే రెండో వారంలో సవరించిన టికెట్ రేట్లు అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం ఎల్ అండ్ టీ- గ్రూప్ ఛైర్మన్ అమెరికా పర్యటనలో ఉన్నారు. ఆయన భారత్‌కు చేరిన తర్వాతే ఛార్జీల పెంపుపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఎల్ అండ్ టీ హైదరాబాద్ మెట్రో సంస్థ ఈ టారిఫ్ సవరణలతో వార్షికంగా అదనంగా రూ.150 కోట్ల వరకు ఆదాయం పొందాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఛార్జీలు పెంచే అంశంపై ఇప్పటికే సంస్థ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖల ద్వారా సమాచారం ఇచ్చింది. ప్రస్తుతం మెట్రోలో కనిష్ఠ టికెట్ ఛార్జీ రూ.10 కాగా, గరిష్ఠ ఛార్జీ రూ.60గా ఉంది. ఈ గరిష్ఠ ధరను రూ.75 వరకు పెంచే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇటీవలి నివేదికల ప్రకారం, మెట్రో రైలు సేవలతో పాటు ప్రకటనలు, షాపింగ్ మాల్స్ అద్దె లాంటి ఇతర మార్గాల ద్వారా మెట్రో సంస్థ ఏటా సుమారు రూ.1500 కోట్ల ఆదాయాన్ని నమోదు చేస్తోంది. అయితే మెట్రో నిర్వహణ, ఉద్యోగుల జీతాలు, బ్యాంకు రుణాల వడ్డీలు వంటి ఖర్చులతో కలిపి సంస్థకు వార్షికంగా సుమారు రూ.2000 కోట్ల వ్యయం జరుగుతోందని వర్గాలు తెలిపాయి.

# కాంగ్రెస్ ఖేల్ ఖతం..దుకాణం బంద్

అంతేకాదు, విద్యార్థులకు హామీగా చెప్పిన రూ.5 లక్షల భరోసా కార్డు ఇప్పుడు లేదన్నట్టే తేలిందని విమర్శించారు.సంవిధాన్ చూపిస్తూ రాహుల్ గాంధీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రస్తావిస్తూ బండి సంజయ్, ఆయన వాటికి సమాధానం చెప్పక తప్పదన్నారు. రేపటి నుంచి కాంగ్రెస్ మంత్రులను, ఎమ్మెల్యేలను ప్రజల మధ్య నిలదీస్తామని హెచ్చరించారు. రాజీవ్ రహదారి నిర్మాణం, నాణ్యతపై వస్తున్న విమర్శలపై కూడా బండి సంజయ్ ఘాటుగా స్పందించారు. ఈ రహదారిని కాంగ్రెస్ ప్రభుత్వం నాగుపాముల్లా వంకరటింకరగా నిర్మించిందని, కమిషన్లకు కక్కుర్తిపడి నాసిరకం పనులు చేయించిందని ఆరోపించారు. ఇకపై 2035 వరకు కాంట్రాక్టర్‌తో ఒప్పందం కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే చేసిందని గుర్తు చేశారు. ఈ సమస్యను పరిష్కరించి, 6 లేన్ జాతీయ రహదారిగా విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే 2022లోనే ప్రతిపాదనలు చేసిన విషయాన్ని సంజయ్ స్పష్టం చేశారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకు కాంగ్రెస్ పార్టీ డ్రామాలు ఆడుతోందని బండి సంజయ్ విమర్శించారు. మంత్రి కోమటిరెడ్డకు కూడా కేంద్ర మంత్రి గడ్కరీ ఇదే విషయాన్ని స్పష్టంగా చెప్పినట్టు- గుర్తుచేశారు. లేఖల పేరుతో కేంద్రంపై బురద చల్లడాన్ని తీవ్రంగా ఖండించారు. సీఎం వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు, మంత్రులు కూడా స్పష్టత ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రే రాష్ట్రం దివాలా తీసిందని పేర్కొనడం సిగ్గుచేటని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. ప్రభుత్వ పెద్దగా ప్రజల్లో ధైర్యం నింపాల్సిందిపోయి అధైర్యాన్ని నూరిపోస్తూ రాష్ట్రం పరువు తీస్తున్నారని ధ్వజమెత్తారు. కరీంనగర్‌లో బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వం నడపలేమనే స్థితిలో కాంగ్రెస్ ఉందని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలిసే అడ్డగోలు హామీలు ఇచ్చారని.. ఇప్పుడు ఆరు గ్యారంటీలు అమలు చేయలేమని చేతులెత్తేశారని విమర్శించారు. కేంద్రమంత్రులు అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని సీఎం చెప్పడం పచ్చి అబద్ధమన్నారు. ఎన్నికల్లో హామీలిచ్చిన రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ ఇప్పుడు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. హామీలు అమలు చేయకపోతే కాంగ్రెస్ ఎమ్మెల్యేలను వదిలిపెట్టబోమని హెచ్చరించారు.

# సిఎంగా కొనసాగే హక్కు లేదు

జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ తొలి నుంచీ చెబుతోన్న విషయం నేడు నిజమవుతుందన్నదని స్పష్టమైందన్నారు. ఓనమాలు రాని వాడిలా పదో తరగతి చదివినట్లున్నది రేవంత్ తీరని ఎద్దేవా చేశారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితికి ఎటువంటి ముప్పు లేదని, కానీ రేవంత్ పరిపాలనకు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు.కేసీఆర్ హయాంలో అప్పులనుంచి తెలంగాణ రాష్ట్రానికి రెండున్నర లక్షల కోట్ల ఆదాయం వచ్చిందని, కానీ రేవంత్ పాలనలో రాష్ట్ర ఆదాయం తగ్గిపోగా, మంత్రుల ఆదాయం మాత్రం పెరిగిందని జగదీశ్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్ర ఆదాయం లూటీ చేస్తూ ఢిల్లీకి మూటలు మోస్తున్నారు. సీఎం పదవి కోసం మంత్రులు పోటీ- పడి సంపాదనలో మునిగిపోతున్నారని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి హామీలను తప్పించుకునేందుకు దొంగ ఏడుపులు ఏడుస్తున్నారని తీవ్రంగా దుయ్యబట్టారు. సీఎం మాట్లాడిన ప్రతి అక్షరం అబద్ధమని, ఇది ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నమే అని అన్నారు. మాది వందేళ్ళ చరిత్ర, అపార పరిపాలనా అనుభవం. ఒక్క సంవత్సరం మంత్రులు కడుపు కట్టు-కుంటే అన్ని హామీలు అమలయ్యేవని సూచించారు. రేవంత్ రెడ్డి తెలంగాణ పరువు బజార్లో పెట్టారని ఆరోపిస్తూ, రాష్ట్ర మానాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి తెలంగాణ వాసికి ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఈ వ్యాఖ్యలతో రాష్ట్ర రాజకీయాల్లో మరింత వేడి పెరిగే అవకాశం కనిపిస్తోంది.

సాయి సూర్య తెలుగు దిన పత్రిక www.saisuryaa.com T/TG/2024/1225/9690/1229


## సంపాదకీయం

# అష్టదిగ్బంధనతో పాక్ ఉక్కిరిబిక్కిరి !

లమంగళవారం 6-5-2025

యుద్ధమంటే నేరుగా పోరాటమొక్కటే కాదు...శత్రువును అష్టదిగ్బంధనం చేసి కదలకుండా చేయడం కూడా యుద్ధంలో ఓ భాగమే. పాక్ పరిస్థితి ఇప్పుడు అలాగే ఉంది. అది నిద్రలేని రాత్రులు గడుపుతోంది. ప్రపంచ దేశాలు నమ్మలేని దుస్థితిలో కొట్టుమిట్టాడుతోంది. నిజంగానే యుద్ధం జరిగితే దాని పక్కన నిలబడానికి ఒక్కదేశం కూడా రాకపోవచ్చు. ఇప్పటికే అనేక రకాలుగా భారత్ పాక్‌ను ముప్పుతిప్పలు పెడుతోంది. పహల్గామ్ దాడి జరిగి పక్షం రోజులు పూర్తయ్యాయి. ఇంకా ఎప్పుడు దాడి చేస్తారని కొందరు అధికారంలో ఉన్న బిజెపిని నిలదీసే ప్రయత్నంలో ఉన్నారు. ఇలాంటి వారు యుద్ధతంత్రం గురించి తెలుసుకుంటే మంచిది. సామ,భేద, దాన, దండోపాయాలు అన్నవి యుద్ధంలో బాగా వాడే పదాలు. మొదటి మూడు విఫలమైన తరవాతనే నాలుగోది అయిన దండోపాయం చేపట్టాలి. రావణుడు యుద్దానికి సై అన్న తరుణం లోనూ అతడి పట్టపుమహిషి మండోదరి అడ్డుపడి సామ,భేద,దాన,దండోపాయల గురించి వివరిస్తుంది. రాముడిని మచ్చిక చేసుకుని బతిమాలి, బామాలి, క్షమించమని వేడుకొమ్మని అంటుంది. చేసిన తప్పును సరిదిద్దుకోమని హెచ్చరిస్తుంది. కానీ రావణుడు ఇవన్నీ మరచి యుద్ధంచేసి పారజితుడు అయ్యాడు. పాక్ కూడా ఉగ్రవాదం ఎగదోసే ప్రయత్నం నుంచి బయటపడి, తన ఉనికిని గుర్తించాలి. భారత్ నుంచి వివిడ్డ ముక్కనని గుర్తించాలి. అలా జ్ఞానోదయం కావాలి. అప్పుడే పాక్ ప్రపంచదేశాల్లో మనగలుగుతుంది. కానీ అలా చేయలేక ఉగ్రవాదాన్ని ఎగదోస్తూ తమదేశ ప్రజలను మభ్య పెడుతూ వస్తోంది. ఇప్పుడు పాపం పండింది. ఇంతకాలం ఒక లెక్క..ఇప్పుడో లెక్క. పహల్గామ్ దాడి తరవాత ఇప్పుడు భారత్ విసిరిన ఉచ్చులో పడి గిలగిల కొట్టుకుంటోంది. మోడీ కూడా ఇప్పుడు అదే వ్యూహంతో సాగుతున్నారు. ఇప్పటికే పాక్ యుద్ధభయంతో సైన్యాన్ని మొహరించింది. ఉగ్రవాద శిబిరాలను ఖాళీ చేయించింది. గగనతలంపై ఆంక్షలు విధిచడంతో పాక్ ముప్పు తిప్పలు పడుతోంది. అసలే పాక్ ఆర్థిక వ్యవస్థ అంతంతమాత్రంగా సాగుతున్న వేళ..పాక్‌ను అష్టదిగ్బంధనం చేయడంతో నానా ఇక్కట్లు పడుతోంది. మరోవైపు సింధుజలాల రాకను అడ్డుకుంది. దీంతో నీటి కోసం తపిస్తున్నారు. అలాగే పివోకెపై దాడి చేస్తారన్న భయంతో అక్కడ బలగాలను మొహరించారు. ఇకపోతే ఐక్యరాజ్యసమితలో కూడా తాజాగా పాక్‌కు చుక్కెదురయ్యింది. అంతర్జాతీయంగా కూడా భారత్ బలమైన మద్దతును కూడా గట్టింది. ఇవన్నీ కూడా పాక్‌ను దెబ్బతీస్తున్న ఘటనలుగానే చూడాలి. యుద్ధంలో ఇదొక భాగంగా చూడాలి. ఇలా చేయడం వల్ల అసలు యుద్ధంలో పాక్ అడుగు వేయలేని దుస్థితికి చేరుకుంది. పహల్గాంలో ఉగ్రదాడి ప్రతి భారతీయుని హృదయాన్ని తీవ్రంగా గాయపరిచింది. బాధితుల కుటుంబాల పట్ల ప్రతి భారతీయుడూ తీవ్ర సానుభూతి వ్యక్తం చేస్తున్నాడు. ఏ రాష్ట్రానికి చెందినవారైనా,ఏ భాష మాట్లాడేవారైనా ఆ ఉగ్రదాడిలో తమ ఆత్మీయులను కోల్పోయిన వారి బాధను అనుభవిస్తున్నారు. ప్రతి భారతీయుని రక్తం మరిగిపోతోంది. పాక్‌ను తుదముట్టించా లని ప్రతి ఒక్క భారతీయముడు కోరుకుంటున్నాడు. నిజానికి 370 ఆర్టికల్ రద్దు తరవాత కశ్మీర్‌లో మళ్లీ ప్రశాంత పరిస్థితులు నెలకొంటున్నాయి. పాఠశాలలు, కళాశాలలు కళకళలాడుతున్నాయి. విద్యావాతావరణం మళ్లీ చిగురించింది. నిర్మాణ రంగ కార్యకలాపాలు, అభివృద్ధి కార్యకలాపలు గతంలో ఎప్పుడూ లేని విధంగా వేగం పుంజుకున్నాయి. ప్రజాస్వామ్యం అక్కడ వికిసిస్తోంది. యువత స్వయం ఉపాధితో మళ్లీ శక్తిమంత మవుతోంది. పర్యాటకులు వెల్లువెత్తుతున్నారు. ప్రజల ఆదాయాలు గణనీయంగా పెరుగు తున్నాయి. యువత ఉపాధికి కొత్త అవకాశాలను సృష్టించడం జరుగుతోంది. అయితే పహల్గామ్ ఉగ్రవాద దాడితో పర్యాటకుల వెల్లువ నిలిచిపోయింది. సామాన్య కశ్మీరీల ప్రయోజనాలకు తీవ్ర భంగం వాటిల్లింది.

పహల్గాంలో ఉగ్రవాద దాడి చోటుచేసుకున్న వెనువెంటనే ఆసేతు హిమాచలం అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వానికి మద్దతుగా నిలిచారు. మోదీ ప్రభుత్వం ఎటువంటి చర్య చేపట్టినా తాము సంపూర్ణంగా మద్దతునిస్తామని రాజకీయ పక్షాలు స్పష్టంగా ప్రకటించాయి. ఉగ్రదాడి ఘటన జరిగినప్పుడు సౌదీ అరేబియాలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన అధికారిక పర్యటనను మధ్యలోనే ముగించుకుని స్వదేశానికి తిరిగివచ్చారు. ఉగ్రదాడికి ఇంతకింత మూల్యం చెల్లించుకోక తప్పదని పాక్‌ను కఠినంగా హెచ్చరించారు. ఈ క్రమంలో తీసుకున్న చర్యల వల్లనే ఇప్పుడు పాక్ ఏకాకి అయ్యింది. దానికి ఇప్పుడు చైనా కూడా బహిరంగంగా మద్దతు ఇవ్వలేని దుస్థితి ఏర్పడింది. అందుకే పహల్గాం ఘటనపై తక్షణమే ప్రతీకార చర్యలు చేపట్టాలనే డిమాండ్లు దేశవ్యాప్తంగా వెల్లువెత్తుతున్నాయి. మెరుపుదాడులకు పాల్పడే విమానాలను పాక్ సైనిక దళాలు ముందుగానే పసిగట్టి అడ్డుకుంటాయని సైనిక నిపుణులు గట్టిగానే చెబుతున్నారు. అటువంటి దాడుల ఫలితాలు ఆశించినవిగా ఉండకపోవచ్చని కూడా నిపుణులు అంటున్నారు. భారత్ సైనిక పాటవ ఆధిక్యత దృష్ట్యా సర్జికల్ స్ట్రయిక్స్ కన్నా ఇతరత్రా ప్రత్యామ్నాయాలు ఉన్నాయని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఈసారి దెబ్బకొడితే మళ్లీ పాక్ కోలుకోకుండా చేయాల్సి ఉంది. ఎందుకంటే గతంలో నెహ్రూ, ఇందిరల హయాంలో చేసిన తప్పుల వల్ల పివోకె అలాగే ఉండిపోయింది. పాక్ జుట్టు మన చేతిలో చిక్కినా వదిలి పెట్టాం. ఇలాంటి అనుభవాలన్నీ ఇప్పుడు మోడీ ప్రభుత్వం తప్పకుండా గణిస్తోంది. అందుకే సామ,భేద, దాన, దండోపాయాలపై కసరత్తు చేస్తున్నట్లుగా ఉంది. అమెరికా, రష్యాలు సైతం మద్దతుగా ఉన్నాయి. గల్ఫ్ దేశాలు కూడా పాక్‌ను నమ్మేస్థితిలో లేవు.

పహల్గాం దాడులకు ప్రతీకారంగా ఎప్పుడు ఎలా ఎలాంటి చర్య తీసుకోవాలనే విషయమై సైనిక దళాలకు ప్రధానమంత్రి సంపూర్ణ స్వేచ్ఛనిచ్చినట్టు ప్రకటించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో జాతీయ భద్రతపై అత్యున్నత నిర్ణయాలు తీసుకునేది ప్రధానమంత్రి మాత్రమే. ఆ నిర్ణయాలను అమలుపరిచేది సైనిక దళాలు. పహల్గాంపై భారత్ ప్రతిస్పందన.. కశ్మీర్‌లో అల్లకల్లోలం సృష్టిస్తున్న శత్రు వర్గాలను అణచి వేయడం వంటివన్నీ ఇప్పుడు అమలు జరుగుతున్నాయి. ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయం వెనకా యుద్ధ తంత్రం దాగివుంది. అందుకే ప్రతి చర్యా పాక్‌ను కట్టడి చేసేలా ఉంటున్నాయి. భయంతో చస్తున్న పాక్ నేతలు అనవసర ప్రేలాపనలు పేలుతున్నారు. ఇదంతా అక్కడి ప్రజలకు కూడా తెలుసు. అందుకే అక్కడి పాలకులపై వ్యతిరేకత వస్తోంది తప్ప..భారత్‌పై పాక్ ప్రజల్ల ద్వేషం కానరావడం లేదు. ఉగ్రవాదాన్ని ఎగదోసే విధానం సరికాదని, పాక్ ప్రశాంతంగా ఉండాలి వారుకోరుకుంటున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలు యుద్ధనీతిలో భాగంగా అనుసరిస్తున్నవిగా గుర్తించాలి. అలాగే మరిన్ని కఠిన చర్యలకు కూడా భారత్ సిద్ధంగానే ఉందని కూడా గుర్తించాలి.

---

# సుప్రీంకోర్టు న్యాయమూర్తుల ఆస్తులు వెల్లడి

### అత్యంత ధనవంతుడిగా ముందున్న జస్టిస్ విశ్వనాథన్

న్యూఢిల్లీ,మే6

సుప్రీం కోర్టు న్యాయమూర్తులు తమ తమ ఆస్తుల వివరాలను వెల్లడించారు. ఈ మేరకు వెబ్‌సైట్‌లో తమ ఆస్తుల వివరాలను పొందుపరిచారు. రాజకీయనాయకులు ముఖ్యంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు చేయలేని పనిని వారు చేసి ఆదర్శంగా నిలిచారు. ఏప్రిల్ 1న జరిగిన సుప్రీంకోర్టు జడ్జెస్ ఫుల్ కోర్టు మీటింగ్‌లో ఆస్తుల వివరాలు వెల్లడించాలని నిర్ణయించారు. ఈ నిర్ణయం మేరకు సుప్రీంకోర్టు అధికారిక వెబ్‌సైట్‌లో న్యాయమూర్తులు తమ ఆస్తుల వివరాలను వెల్లడించారు. సుప్రీం కోర్టులో మొత్తం 33 మంది న్యాయమూర్తులకు గాను 21 మంది జడ్జిలు తమ ఆస్తుల వివరాలను వెబ్‌సైట్‌లో ఉంచారు. ఈ క్రమంలో న్యాయమూర్తుల్లో అత్యంత ధనిక న్యాయమూర్తి జస్టిస్ కె.వి విశ్వనాథన్ అని లెక్కలు చెబుతున్నాయి. ఆయన తన ఆస్తుల వివరాలను సుప్రీం కోర్టు అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపర్చారు. ఇంతకీ జస్టిస్ కెవి విశ్వనాథన్ ఆస్తులు ఎంత.. అలాగే మిగిలిన జస్టిస్‌ల ఆస్తుల వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం. సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ కె వి విశ్వనాథన్ సూపర్ రిచ్ అని తేలింది. సుదీర్ఘ కాలం న్యాయవాదిగా పనిచేసి అనంతరం సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ విశ్వనాథన్ నియమితులయ్యారు. రూ.120 కోట్ల రూపాయలు పెట్టు-బడులు పెట్టడంతో పాటు గత పది ఏళ్లుగా



రూ.91 కోట్ల రూపాయలు ఆదాయపన్ను చెల్లించారు జస్టిస్. సుప్రీంకోర్టులోని మొత్తం 33 మంది న్యాయమూర్తుల్లో నిన్న (సోమవారం) అర్ధరాత్రికి సుప్రీంకోర్టు వెబ్‌సైట్స్‌లో 21 మంది న్యాయమూర్తులు తమ తమ ఆస్తుల వివరాల వెల్లడించారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ కన్నాకు బ్యాంక్ అకౌంట్లో రూ.55.75 లక్షల ఫిక్స్డ్ డిపాజిట్స్ , పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్‌లో రూ. 1.06 కోట్లు- ఉన్నాయి. సౌత్ ఢిల్లీలో టూ బెడ్ రూమ్ డీడీఏ ఫ్లాట్‌తో పాటు- కామన్వెల్త్ గేమ్స్ విలేజ్‌లో ఫోర్ బెడ్ రూమ్ ఫ్లాట్ సంజీవ్ కన్నాకు ఉంది. కూతురితో కలిసి మరో ఫోర్ బెడ్ రూమ్ ఫ్లాట్లో 56శాతం వాటాదారుడుగా సంజీవ్ కన్నా ఉన్నారు.తదుపరి సీజేఐ కానున్న జస్టిస్ గవాయ్‌కు బ్యాంక్ అకౌంట్లో రూ.19.63 లక్షలు, పీపీఎఫ్ అకౌంట్‌లో రూ.6.59 లక్షలు ఉన్నాయి. జస్టిస్ గవాయ్‌కు అమరావతి నాగపూర్‌లో వారసత్వంగా వచ్చిన వ్యవసాయ భూములు కూడా ఉన్నాయి. మహారాష్ట్రలోని అమరావతిలో వారసత్వంగా వచ్చిన ఇల్లుతో పాటు- ముంబై, ఢిల్లీలో రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్స్ ఉన్నాయి. అలాగే జస్టిస్ ఓకాకు పీపీఎఫ్‌లో రూ.92.35 లక్షలు, ఫిక్స్ డిపాజిట్ల రూపంలో రూ.21.76 లక్షలు ఉన్నాయి. జస్టిస్ ఓకాకు మారుతి బలేనో కారు ఉండగా దానిపై రూ.5.1 లక్షల రుణం ఉంది.

---

# అందాల పోటీలపై విమర్శలు

### -కొట్టి పారేసిన మంత్రి జూపల్లి

హైదరాబాద్,మే6(

హైదరాబాద్ వేదికగా అందాల పోటీలకు రంగం సిద్ధం అయ్యింది. ప్రపంచంలో ఉన్న సుందరీమణులు అంతా హైదరాబాద్ చేరుకుంటున్నారు. తెలంగాణ ఖ్యాతిని విస్తృత పరిచేందుకు ఈ అవకాశాన్ని ప్రభుత్వం బాగాను ఉపయోగించుకుంటోంది. నిజానికి ఇదొక మార్కెట్. ఇక్కడ అతివల అందాన్ని ప్రదర్శించడమన్నది ఒక కళగానేచూడాలి. దీనిపై కొందరు విమర్శలు చేస్తున్నా, తెలంగాణకు మాత్రం ప్రయోజనకారిగానే ఉంటుందని భావించాలి. ఓ పక్క వడ్లు అమ్మేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే.. సిఎం రేవంత్ మాత్రం అందాల పోటీలపై దృష్టి పెట్టారని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అందాల పోటీ పట్ల ఉన్న శ్రద్ధ రైతుల పట్ల లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం.. రైతులను గాలికి వదిలేసిందని మండిపడ్డారు. ఇకపోతే అందాల పోటీలు అతివలను కించపరిచే వని, వారిని తక్కువ చేసి చూపేవిగా ఉంటాయని సిపిఐ నేత నారాయణ అభిప్రాయపడ్డారు. ఇది కూడా నిజం కాదు. ఈ పోటీల వల్ల తెలంగాణ టూరిజం వెలుగులోకి వస్తుంది. మన వస్తువులకు ప్రపంచ మార్కెట్‌లో విలువ పెరుగుతుంది. మరో రకంగా వ్యాపార కార్యకలాపాలు ఊపందుకుంటాయి. అదనంగా మన ఖజానాకు ఆదాయం కూడా వస్తుందనడంలో సందేహం లేదు. టూరిజం ప్రమోషన్, పెట్టుబడుల ఆకర్షణ కోసమే మిస్ వరల్డ్ పోటీలు నిర్వహిస్తున్నామని పర్యాటక శాఖమంత్రి జూపల్లి కృష్ణారావు అభిప్రాయపడ్డారు. తెలంగాణ పర్యాటకాన్ని ప్రపంచానికి చూపిస్తామన్నారు. మిస్ వరల్డ్ పోటీలపై కొందరు రాజకీయ కోణంలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మిస్ వరల్డ్ పోటీలు ఏ కోణంలో చూస్తే అలా కనిపిస్తాయని.. ఈ ఈవెంట్‌కు వందల కోట్లు ఖర్చుపెట్టడం లేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం రూ.5 కోట్లు మాత్రమే ఖర్చు చేస్తోందన్నారు. ప్రభుత్వం ఖర్చు చేసే రూ.5 కోట్లు- కూడా తిరిగి ప్రభుత్వానికి వస్తాయని తెలిపారు.అలాగే తాము ఫార్ములా ఈ రేసును కూడా తప్పు పట్టలేదన్నారు. నిబంధనలు ఉల్లంఘించి చేసిన కోట్ల రూపాయల చెల్లింపులను తప్పు పట్టామని స్పష్టం చేశారు. మమ్మల్ని విమర్శించడమే బీఆర్ఎస్ పని అంటూ మండిపడ్డారు. మాజీ మంత్రి హరీష్ రావుకు రైతుల గురించి మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు. బీఆర్ఎస్ పదేళ్లలో పంటలు ఎండినా రైతులకు పంట నష్టపరిహారం ఇచ్చారా అని ప్రశ్నించారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా తాము పరిహారం ఇచ్చామని వెల్లడించారు. బీఆర్ఎస్ హయాంలో తరుగు పేరిట రైతులను దళారులు దోచుకున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ చేసే విమర్శల్లో పసలేదని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు.

---

# మనసుకవి ఆచార్య ఆత్రేయ

### -నేడు జయంతి సందర్భంగా నివాళి

విజయవాడ,మే6(ఆర్ఎన్ఎ): ఆచార్య ఆత్రేయ తెలుగు వారికి సుపరిచతమైన సినీ కవి. ఆయన ఎన్నో అందమైన పాటలను, విరహగీతాలను రచించి మెప్పుపొందారు. ఆత్రేయుడు అంటే చంద్రుడు అని కూడా అర్థం. మబ్బుల చాటున చందమామ దోబూచులాడినట్లు ఆత్రేయ రాసిన కొన్ని సినిమా పాటల వెనుక ఆయన ఆంతర్యాన్ని, అనుభవాన్ని, అన్వేషణలు కలబోసి ఉంటాయి. సినిమా పాటల్లో తేలికైన పదాలతో ఎంత బరువైన భావాలనైనా పలికించిన ఆత్రేయను సినీ వేమన అనొచ్చు. అలాగే జీవితంలో ఎన్నో ఎత్తుపల్లాను చవిచూసిన ఆత్రేయను 'అపర శ్రీనాథుడు' అని కూడా అనొచ్చు. ఆత్రేయ తనకు ఎదురైన అనుభవాలను పాటల్లో పొదిగి, తన గుండె బరువును దించుకున్నట్లుగా కూడా కొందరు పెద్దలుచెబుతారు. మనసుకవిగా ముద్ర వేసుకున్న ఆచార్య ఆత్రేయ పూర్తి పేరు 'కిళాంబి వేంకట నరసింహాచార్యులు'. పేరులో ఆచార్యని, గోత్రంలోని ఆత్రేయను తీసుకొని 'ఆచార్య ఆత్రేయ' అని పెట్టుకున్నారాయన. 1921 మే 7, నెల్లూరు జిల్లా, సూళ్లూరుపేట మండలం, మంగళంపాడు గ్రామంలో సీతమ్మ, కృష్ణమాచార్యులకు జన్మించారు. భక్తిరస ప్రధానంగానూ ఆత్రేయ కలం అద్భుతాలు సృష్టించింది. శేషశైలావాస శ్రీవెంకటేశా అంటూ ఆయన శ్రీనివాసుడికి జోలపాడిన విధం మరిచిపోలేనిది. శ్రీ వెంకటేశ్వర మహత్యం చిత్రంలోని ఈ పాట అప్పటికీ ఇప్పటికీ ఎప్పటికీ.. విన్న వెంటనే శ్రీవారి చెంతకు పట్టుకెళ్లిపోతుంది. మనసు గతి ఇంతే మనిషి బతుకు ఇంతే మనసున్న మనిషికీ సుఖము లేదంతే అంటూ ఆయన కలం నుంచి ఎన్నో ఆణిముత్యాలు జాలువారాయి. తక్కువ మాటలతో ఎక్కువ భావాలను పలికించడంలో ఆత్రేయ దిట్ట. ఆయన పాటలు తెలుగు సినిమాను కొత్త పుంతలు తొక్కించాయి. ప్రేక్షకుడ్ని సినిమాలో మమేకమయ్యేలా చేయడంలో ఆయనకాయనే సాటి.1989, సెప్టంబర్ 13.. ఎందరో సినీ అభిమానులను విషాదంలో ముంచుతూ ఈ లోకాన్ని విడిచివెళ్లారు ఆత్రేయ. మనసుతో ఆయన పలికించిన భావాలకు ఆచార్యత్వం వహించారు. కనుకనే ఆచార్య ఆత్రేయ అయ్యారు. ఆయన కలం మూగపోయినా పాటలు ఆగవు. ఆ పాటలు ఆగినా అందులోని రాగాలకు అంతం లేదు. వాటిలో పలికించిన భావాలకు మరణం లేదు. ఆత్రేయ ఆగని మనోభావాల ఉధృతికి చెరగని ముద్రలాంటి వారు. ఇందులో అనుమానం లేదు.

---

# టిడిపి సీనియర్ నేత పాలకొండరాయుడు కన్నుమూత

### -ఎంపిగా, ఎమ్మెల్యేగా ప్రజల్లో సుస్థిర స్థానం

### -రాయుడు మృతికి మంత్రుల సంతాపం

అన్నమయ్య,మే6

అన్నమయ్య జిల్లా రాయచోటిలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాలకొండరాయుడు కన్నుమూశారు.. 80 ఏళ్ల పాలకొండరాయుడు.. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ప్రాణాలు విడిచారు.. రెండు రోజుల క్రితం అనారోగ్యపాలైన సుగవాసి పాలకొండరాయుడును బెంగుళూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. అయితే, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో తుదిశ్వాస విడిచారు.. ఒకసారి రాజంపేట ఎంపీగా, నాలుగుసార్లు రాయచోటి ఎమ్మెల్యేగా గెలుపొందిన సుగవాసి పాలకొండరాయుడు.. రాజకీయాలలో తనకంటూ ఓ స్థానం దక్కించుకున్నారు.. ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఎంపీ, ఎమ్మెల్యే గా పనిచేశారు.. పాలకొండరాయుడు మృతి విషయం తెలుసుకుని టీడీపీ శ్రేణుల, ఆయన అభిమానులు దిగ్భ్రాంతికి గురయ్యారు. దీంతో, రాయచోటి నియోజకవర్గంలో విషాదఛాయలు అలుముకున్నాయి.. మరోవైపు, సుగవాసి పాలకొండరాయుడు మృతి పట్ల మంత్రులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, బీసీ జనార్ధన్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు.. పాలకొండ రాయుడు మరణం పై తీవ్ర దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేసిన మంత్రులు... పాలకొండ రాయుడు మృతి ఆయన కుటుంబానికి, రాయచోటి నియోజకవర్గ ప్రజలకు, టిడిపి కార్యకర్తలకు తీరని లోటని పేర్కొన్నారు.. రాయచోటి ఎమ్మెల్యేగా నాలుగు సార్లు, రాజంపేట ఎంపీగా ఒకసారి గెలిచిన పాలకొండ రాయుడుకు రాయచోటి ప్రజలతో విడదీయలేని అనుబంధం ఉందన్నారు.. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, దేవుని ప్రార్థిస్తున్నట్లు- రాంప్రసాద్ రెడ్డి, బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు..

---

# ప్రకాశం జిల్లాలో మరోమారు ప్రకంపనలు

### -భయాందోళలకు గురైన ప్రజలు

ఒంగోలు,మే6(ఆర్ఎన్ఎ): ఆంధ్రప్రదేశ్‌లో మరోసారి భూప్రకంపలను ఆందోళనకు గురిచేస్తున్నాయి.. జిల్లాలోని పలుచోట్ల ఈ రోజు స్వల్పంగా భూమి కంపించింది.. పొదిలి, దర్శి, కురిచేడు, ముండ్లమూరు మండలాల్లో సెకను పాటు- స్వల్పంగా భూమి కంపించినట్టు స్థానికులు చెబుతున్నారు. భూప్రకంపన సమయంలో పెద్ద శబ్దాలు వచ్చినట్టుగా తెలుస్తోంది.. పెద్ద శబ్దాలతో భూమి కంపించటంతో భయాందోళనకు గురైన ప్రజలు.. ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు.. సోమవారం రోజు తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో స్వల్ప భూప్రకంపనలు సంభవించిన విషయం విదితమే.. కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, నిర్మల్, పెద్దపల్లి జిల్లాల్లో సోమవారం భూమి కంపించింది. ఈ పరిణామంతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ఇళ్లలోని వస్తువులు కదలడం, భూమి కొద్ది సెకన్ల పాటు కంపించడంతో ఏం జరుగుతుందో తెలియక భయంతో ఇళ్ల నుంచి బయటకు వచ్చేసినట్టు స్థానికులు వెల్లడించారు.. అయితే, కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ప్రకంపనల ప్రభావం కాస్త తీవ్రంగా ఉన్నట్టు తెలుస్తోంది.. చొప్పదండి, గంగాధర, రామడుగు మండలాల్లో భూమి కొన్ని క్షణాల పాటు- కంపించినట్లు స్థానికులు వెల్లడించారు.. కాగా, ప్రకాశం జిల్లాలోని పలు ప్రాంతాల్లో భూప్రకంపనలు ఆందోళన కలిగించాయి. .

# రైల్వేలో ప్రైవేటీకరణ ఆపాలి,

## రైల్వే స్టేషన్లో మౌలిక సౌకర్యాలు కల్పించాలి







జహీరాబాద్ సూర్య న్యూస్ మే 6

కేంద్ర బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రైవేటీకరణ విధానంలో భాగంగా రైల్వే లను కూడా ప్రైవేటుపరం చేస్తూ రైల్వే స్టేషన్లో సదుపాయాలను కల్పించాలని, ప్రయాణికుల భద్రతను పట్టించుకోవలని, ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలి కాంట్రాక్టు వర్కర్లను పర్మినెంట్ చేయాలని తదితర డిమాండ్స్ చేస్తూ ఈరోజు సిఐటియు జాతీయ కమిటీ పిలుపులో భాగంగా సి ఐ టి యు ఆధ్వర్యంలో జహీరాబాద్ రైల్వే స్టేషన్ ముందు నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈసందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ ప్రైవేటు వాళ్లకు అప్పగించే ప్రయత్నంలో భాగంగా రైల్వే ని కూడా ప్రైవేటుపరం చేస్తుందని ప్రయాణికుల భద్రతను గాలికి వదిలి కార్మికులను కూడా పట్టించుకునే స్థితిలో లేదని పూర్తిస్థాయిలో ఉద్యోగాలను భర్తీ చేయకుండా కాంట్రాక్టు కార్మికులతో పని చేయించుకుంటుందని తక్షణమే రైల్వే ప్రైవేటీకరణను ఆపాలని డిమాండ్ చేశారు. రైల్వే ప్రమాదాలు ప్రయాణికులపై దృష్టి పెట్టాలని రైల్వే స్టేషన్లలో సౌకర్యాలు మెరుగుపరచాలని కార్మికుల సమస్యలను పరిష్కరించాలని,ప్రైవేటీకరణ పాపలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బక్కన్న లక్ష్మణ్ గుండప్ప మొగలయ్య తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ రంగాపూర్ లో రక్షిత మంచినీటి పథకం ప్రారంభం

### -పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (మే6) బీ

దాతల సహకారం తో ప్రతిష్టత్మాకంగా చేపట్టిన రక్షిత మంచినీటి పథకం మంగళవారం షాద్ నగర్ నియోజకవర్గం కొందుర్గు మండలం శ్రీరంగాపూర్ లో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతులమీదుగా ప్రారంభించడం జరిగింది.మంచినీటి పథకం దాతలు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్, కొందుర్గు మండలం సింగల్ విండో డైరెక్టర్ బిమిడి అశోక్ రెడ్డి అధ్యర్యంలో 6 లక్షల 30 వేలతో నిర్మించిన రక్షిత మంచినీటి పథకం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొని రక్షిత మంచినీటి పథకాన్ని ప్రారంభించడం జరిగింది. డిజిటల్ కార్డు తో నడిచే ఈ మంచినీటి పథకాన్ని చూసి కలెక్టర్ నారాయణ రెడ్డి దాతలను అభినందించారు.ఈ కార్యక్రమం లో ఆర్ డి ఓ సరిత,తహసీల్దార్ రమేష్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్,కాంగ్రెస్ నాయకులు పురుషోత్తం రెడ్డి,మాజీ సర్పంచ్ జంగయ్య, ఉప సర్పంచ్ రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి,పత్తి బాలరాజు, రవీందర్ యాదవ్, గోపాల్ గౌడ్, ప్రభాకర్, ఇస్మాయిల్, పత్తి రమేష్, కురువ రవి, ఖాజా, వెంకటేష్ గౌడ్, శ్రీశైలం గౌడ్,మరియు గ్రామ పెద్దలు, నాయకులు, యువకులు పాల్గొన్నారు.

# కమ్మదానం టూ గంట్లవెల్లి

## రోడ్డు కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి నిదర్శనం



షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (మే 6): గ్రామాలు అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ప్రభుత్వాలు రోడ్లు వేయటానికి కాంట్రాక్టర్లకు పనులు ఇస్తారు. ఫరూక్ నగర్ మండలం లోని కమ్మదానం గ్రామం నుండి గంట్లవెల్లి గ్రామానికి గత నెల రోజుల క్రితం ఓ కాంట్రాక్టర్ రోడ్డు వేసేందుకు టెండర్ లో రోడ్డు తీసుకున్నాడు ఆ బడా కాంట్రాక్టర్

కంకరా వేశారు డాంబర్ మరీచారు.రెండు రోజులకు ఒక కారు, రోజుకు ఒక బైకు పడిపోతున్నారు.. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రజలు వాహనదారులు రోడ్డుపై ప్రయాణిస్తూ రోడ్డుపై ఉన్న కంకర స్లిప్ అయ్యి రోజుకు ఒకరు ఇద్దరు కింద పడిపోతున్నారు. రెండు మూడు గ్రామాల ప్రజలు పగలు రాత్రి నరకయాతన అనుభవిస్తున్నారు వాహనదారులు రాత్రి వేళలో గ్రామాలకు వెళ్లాలంటే ఎప్పుడు కింద పడతాము అని భయభ్రాంతులకు గురవుతున్నారు. నెల క్రితం మొదలుపెట్టిన రోడ్డు కమ్మదనం గ్రామంలో సిమెంట్ రోడ్డు వేశారు గ్రామ శివారు నుండి గంట్ల వెల్లి వరకు కంకర వేసి రోడ్డు



మరిచారు. అంటూ గ్రామాల ప్రజలు లాభో- ది బో అంటున్నారు. ఇప్పటికైనా కాంట్రాక్టర్ స్పందించి రోడ్డు పూర్తి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ప్రజావాణికి 51 దరఖాస్తులు

రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మే 6 సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమవేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుండి జిల్లా పరిషత్ సిఈఓ కృష్ణారెడ్డి, కలెక్టరేట్ ఎఓ సునీల్ ఫిర్యాదులను స్వీకరించారు.జిల్లా అధికారులు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కారించాలని జిల్లా పరిషత్ సిఈఓ అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (51) ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ శాఖ %-% 30, ఇతర శాఖలకు %-% 18 మొత్తం 48 దరఖస్తులు అందాయి.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు





### గ్రామదేవతల విగ్రహాల ప్రతిష్ఠాపన,ధ్వజస్తంభం మహోత్సవ కార్యక్రమం

(జహీరాబాద్ సూర్య టుడే ప్రతినిధి

కోహీర్ మండలం లోని చింతల్ ఘట్ గ్రామంలో మంగళవారం శ్రీ దుర్గామాత ఉరడమ్మ గ్రామ దేవతల విగ్రహాల ప్రతిష్ఠాపన,ధ్వజస్తంభం మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి.అనంతరం కార్యక్రమ నిర్వాహకులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో సిడిసి చైర్మన్ ముబీన్,కోహీర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాంలింగా రెడ్డి,జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి,మాజీ యం.పి.టి.సి మల్లన్న పాటిల్,అశ్విన్ పాటిల్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ దుర్గామాత ,ఉరడమ్మ మాతల విగ్రహాల ప్రతిష్ఠాపన,ధ్వజస్తంభం మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా.సిద్దం.ఉజ్వల్ రెడ్డి

జహీరాబాద్ సూర్య న్యూస్ మే 06 : కోహీర్ మండలం లోని చింతల్ ఘట్ గ్రామంలో మంగళవారం శ్రీ దుర్గామాత, ఉరడమ్మ మాతల విగ్రహాల ప్రతిష్ఠాపన,ధ్వజస్తంభం మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి .అనంతరం కార్యక్రమ నిర్వాహకులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో సిడిసి చైర్మన్ ముబీన్,కోహీర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాంలింగా రెడ్డి,జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి,మాజీ యం.పి.టి.సి మల్లన్న పాటిల్,అశ్విన్ పాటిల్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# వాహన తనిఖీలు ముమ్మరం

చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మే 6



చింతపల్లి మండల కేంద్రంలో పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. కొందరు ద్విచక్రవాహనాలు, కార్లకు ఎలాంటి నెంబర్ప్లేట్ లేకుండా లేదా ఇతర వాహనాల నెంబరు ప్లేట్లను తగిలించుకుని తిరుగుతున్నారనే సమాచారం.కొందరు మైనర్లు, యువకులు నెంబరు ప్లేట్లు లేకుండా నిబంధనాలను అతిక్రమిస్తూ ద్విచక్రవాహనాలతో తిరుగుతూ త్రిబుల్ రైడింగ్, సెల్ఫోన్ రైడింగ్, ఓవర్స్పీడ్, వంటి ఉల్లంఘనలకు పాల్పడుతున్నారు. మరో వైపు చెయిన్ స్నాచింగ్, తాళంవేసి ఉన్న ఇళ్లల్లో దొంగతనాలకు పాల్పడటం, మద్యం సేవించి, అతివేగంతో రోడ్డు ప్రమాదాలు చేయటం వంటి తీవ్రమైన సంఘటనల్లో నిందితులు నెంబర్ప్లేట్లు లేకుండా వాహనాలను ఉపయోగిస్తున్నారు. దీంతో ఆయా కేసుల్లో నేరస్థులను పట్టుకోవటం పోలీసులకు కష్టంగా మారింది. ఇటువంటి నేరాలకు పాల్పడుతున్న నిందితులకు చెక్ పెట్టేందుకు పోలీసులునిత్యం మండల కేంద్రంలో క్షుణ్ణంగా వాహనాలను తనిఖీ చేయటం ప్రారంభించారు. నిర్వహించిన వాహన తనిఖీల్లో 20 వాహన యజమానులకు చలాన్లు 5 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. మారోసారి ఇటువంటి ఉల్లంఘనటకు పాల్పడితే భారీ జరిమానా విధించటంతోపాటు డ్రైవింగ్ లైసెన్స్ రద్దుకు సిఫారసు చేస్తామని, కోర్టుకు పంపిస్తామని హెచ్చరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బి యాదయ్య, శంకర్ నాయక్, ఆర్ సైదులు తదితర పోలీసుసిబ్బంది పాల్గొన్నారు.

# బీద ను సత్కరించిన వాసవి సేవన్ లయన్స్



కావలి, సూర్య టుడే ప్రతినిధి

ఎమ్మెల్సీ బీద రవిచంద్ర ని మర్యాదపూర్వకంగా కలిసిన వాసవి సెవెన్ లైన్స్ మిత్ర బృందం.

నెల్లూరులో బీద రవిచంద్ర నివాసంలో సేవన్ లయన్స్ సభ్యులు దృశ్యాలవలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. కాసేపు కావలి విషయాలు ను చేర్చుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో సేవన్ లయన్స్ సభ్యులు డా.పాదర్తి నాగరాజు,గాధం శెట్టి వేణుగోపాల్, యేల్చురి రవి,సువర్ణ హెూమ్ నీడ్స్ శ్రీను, పెట్టుగాని రమేష్,ఎక్కల సురేష్, పెసల పవన్,తదితరులున్నారు.

# డాకన్నగారి ప్రభాకర్ ను నాయకులు, స్నేహితులు, సన్మానం అభినందనలు

**జూనియర్ సివిల్ జడ్జిగా గౌరవ శ్రీ మధులిక తేజ (సోనీ) గారి తండ్రి గారికి అభినందనలు.**

షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (మే 6) షాద్ నగర్ పట్టణానికి చెందిన ప్రముఖులు, కీ.శే, మాజీ కౌన్సిలర్ డాకన్నగారి సుధాకర్ తమ్ముడు ప్రముఖ వ్యాపారవేత్త మాజీ షాద్ నగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ డాకన్నగారి ప్రభాకర్ రెండవ కూతురు మధులిక తేజ (సోని)(24) జూనియర్ సివిల్ జడ్జిగా మొదటిసారి పరీక్షలో ఉత్తీర్ణులై తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు, సమాజంలో గుర్తింపు, గౌరవం, తెచ్చినందుకు తండ్రిగారైన డాకన్న గారి ప్రభాకర్ ను



మర్యాదపూర్వకంగా మంగళవారం శాలువాతో సన్మానించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు చెంది మహేందర్ రెడ్డి , ఇస్నాతి శ్రీనివాస్, కరేడ్ల నరేందర్ రెడ్డి, మోహన్ సింగ్ సుధాకర్ అప్ప, యం. మురళి, వంశీకృష్ణ చెట్ల వెంకటేష్, అనిల్ కుమార్ గౌడ్, శ్రీరామ్ రెడ్డి కావలి ఆంజనేయులు, సాయి గౌడ్, పాండురంగారెడ్డి, రంగన్న గౌడ్, లక్ష్మి కాంత్ రెడ్డి, మరియు

స్నేహితులు: తాండ్ర పురుషోత్తంరెడ్డి ,లింగారం యాదయ్య, ఉపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి ,మల్లేష్ కొప్పునూరు శ్రీశైలం ,సుధాకర్ రెడ్డి గజవాడ రవీంద్రనాథ్ గుప్తా తదితరులు తదితరులు,అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.



# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ చెక్కులు అందజేత

యాచారం సూర్య న్యూస్ (ఏప్రిల్ 06):. మండల పరిధిలో తక్కల్లపల్లి గ్రామానికి చెందిన కంబాలపల్లి నవీన 37,500. పట్నం అలివేలు 32 వేలు ఎమ్మెల్యే రంగారెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు మాజీ ఎంపిటిసి గడల మాధవి మల్లేష్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు మద్దెల వెంకటేష్ చేతుల మీదుగా అందించారు. సీఎం రిలీఫ్ ఫండ్ పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంబాలపల్లి బుచ్చయ్య, మండల ప్రధాన కార్యదర్శి కోరే జగదీష్ రావు, యువజన అధ్యక్షులు కంటే కార్ తులసి కుమార్, బైరు జంగయ్య, మైపాల్ రెడ్డి, కంబాలపల్లి నరసింహ, కుందారపు కర్ణాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్‌కు ప్రపంచ సుందరీమణులు



**మిస్ వరల్డ్ పోటీలకు అతిథ్యం**

**72వ ప్రపంచ సుందరీ పోటీలకు తెలంగాణ వేదిక**

**తెలంగాణ హ్యాండ్లూమ్ అనే థీమ్**

**పోచంపల్లి ఇక్కత్ వస్త్రాలు ధరించి ర్యాంప్ వాక్**

సూర్యసాయి-తెలంగాణ డెస్క్:
తెలంగాణ సంస్కృతి, సంప్రదాయం, పర్యాటకం ప్రపంచ వ్యాప్తం కానుంది. తెలంగాణ కట్టుబొట్టు, సుందర ప్రదేశాలు ప్రపంచ సుందరీలను పిలుస్తున్నాయి. 72వ ప్రపంచ సుందరీ పోటీలకు తెలంగాణ వేదిక కానుంది. ఇప్పటికే విశ్వనగరంగా పేరొందిన హైదరాబాద్...మిస్ వరల్డ్ వేడుకలతో మరోసారి ప్రపంచవ్యాప్తంగా మార్మోగనుంది. దీనికి సంబంధించి మరిన్ని వివరాలు..

పోచంపల్లి చీరలు, గద్వాల సిల్క్, రంగురంగుల తీరొక్క పూలతో బతుకమ్మలు, హస్తకళలు ఇలా ఎన్నో కళాకృతులు, ఎన్నో సుందరమైన పర్యాటకానికి తెలంగాణ నిలయం. రాష్ట్రంలో అందాలకు...సుందరీమణుల అందం కూడా తోడై...ప్రపంచాన్ని ఆకట్టుకునేందుకు సిద్ధమవుతోంది. మిస్ వరల్డ్ 2025 సందర్భంగా 140 దేశాల నుంచి అందగత్తెలు ర్యాంప్‌పై నడిచేందుకు ఈ సారి తెలంగాణను ఎంచుకున్నారు. అందాల పోటీలు అంటేనే అదో క్రేజ్. కిరీటం ఎవరికి దక్కుతుందనే దాని కోసం పోటీదారులే కాకుండా ప్రపంచం మొత్తం ఎదురు చూస్తుంటుంది. అందంతో పాటు ఫిట్‌నెస్, ఫ్యాషన్, దాణ గుణాలు, సోషల్ సర్వీస్ వంటి వాటిలో పోటీలు నిర్వహిస్తుంటారు. ఈ పోటీలను తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ నెల 10 నుంచి 31 వరకు నిర్వహించనుంది. ఈ తరుణంలో గ్రామీణ తెలంగాణ ప్రపంచవ్యాప్త కార్యక్రమంలో భాగం చేయాలని నిర్ణయించింది.

మిస్ వరల్డ్ పోటీల్లో భాగంగా అతిథులకు సాంప్రదాయ పద్దతిలో




స్వాగతం పలుకుతున్నారు. ప్రారంభ వేడుకను హైటెక్స్, శిల్పారామం, గచ్చిబౌలిలో నిర్వహించనున్నట్టు అధికారులు వెల్లడించారు. ఈ పోటీలలో భాగంగా ఈ నెల 12న నాగార్జున సాగర్ లోని కృష్ణానది తీరంలో ఉన్న బుద్ధవనాన్ని ప్రపంచ సుందరీలు సందర్శిస్తారు. నాగార్జున సాగర్ విజయ విహార్‌లో విడిది చేసేలా ప్రణాళిక రూపొందిస్తున్నారు. ఈనెల 15న విదేశీ యువతులను ఇక్కత్ వస్త్రాలకు ఫేమస్ అయిన భూదాన్ పోచంపల్లికి తీసుకెళ్లనుంది. ఇక్కత్ వస్త్రాల ప్రత్యేకతలను వివరించడంతో పాటు మగ్గాలపై చేనేత వస్త్రాల తయారీ విధానం, ప్రత్యేకతలను వివరించేలా కార్యక్రమాలు చేపడుతున్నారు. చేనేత కార్మికులతో నేరుగా మాట్లాడించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు ట్రాన్స్ లేటర్లను అందుబాటులో ఉంచనుంది. అమ్మాయిలంతా పోచంపల్లి ఇక్కత్ వస్త్రాలు ధరించి ర్యాంప్ వాక్ చేయనున్నట్లు సమాచారం.

గద్వాల్ సిల్క్, గొల్లభామ కాటన్, నారాయణపేట వస్త్రాలకు సంబంధించిన స్టాల్స్‌ను పోచంపల్లిలో ఏర్పాటు చేస్తున్నారు. తెలంగాణ హ్యాండ్లూమ్ అనే థీమ్ పెడుతున్నారు. మిస్ వరల్ పోటీల్లో పాల్గొనే అమ్మాయిలకు చేనేత దుస్తులు ధరించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇందుకోసం స్థానిక, అంతర్జాతీయ డిజైనర్లను ఆహ్వానిస్తోంది. విదేశీ యువతులంతా చేనేత దుస్తులు ధరిస్తే ఆ రంగానికి చేయూతనిచ్చినట్లు ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. పోచంపల్లి, గద్వాల, నారాయణ పేట వస్త్రాలతో సరికొత్త డిజైన్లతో దుస్తులు తయారు చేసి ధరింపచేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. మరోవైపు హస్తకళలకు పెద్దపీట వేస్తున్నారు. ఈ పోటీల్లో జరిగే కార్యక్రమాల్లో రాష్ట్రానికి సంబంధించిన హస్తకళలైన సిద్దిపేట చేర్యాల బొమ్మలపై పెయింటింగ్స్, నిర్మల్ బొమ్మలు, కరీంనగర్ సిల్వర్ ఫిలిగ్రీ, వంటి కళాక్రుతులను స్టాళ్లలో ఏర్పాటు చేయనున్నారు.

వివిధ దేశాల నుంచి వచ్చే అమ్మాయిలను ఆయా ప్రాంతాలకు తీసుకెళ్లి అక్కడి ప్రాధాన్యతలను వివరించనున్నారు. తద్వారా అంతర్జాతీయంగా ఆ ప్రాంతాలకు గుర్తింపు లభించి టూరిజం వృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. ఈ నెల 15న యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకోనున్నారు. అంతేకాదు రాష్ట్ర సచివాలయాన్ని సందర్శిస్తారని అధికారులు వెల్లడించారు. .వారంతా ఆయా ప్రాంతాల్లో పర్యటించే సమయంలో తెలంగాణ వంటకాలను వారికి రుచి చూపించనున్నారు. దీంతో తెలంగాణ వంటలకు గుర్తింపు లభించేలా ప్రయత్నాలు చేయనుంది. ఈ నెల 18న హైదరాబాద్‌లోని సచివాలయం, ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్ ప్రాంతాల్లో నైట్ కార్నివాల్ నిర్వహించనుంది. అలాగే, తెలంగాణ గ్రోత్ స్టోరీ పేరిట రూపొందించిన ప్రత్యేక వీడియోను ఆ రోజు సాయంత్రం 3డీ ప్రొజెక్షన్ మ్యాపింగ్ విధానంలో సచివాలయంపై ప్రదర్శించనున్నారు.

తెలంగాణలో జరగనున్న ప్రపంచ సుందరి పోటీలను ప్రపంచ వ్యాప్తంగా ఉన్న 3వేల మందికి పైగా మీడియా ప్రతినిధులు హాజరుకానుడటంతో...పర్యటక, సంస్కృతి శాఖ దీనిని తెలంగాణ గ్రామీణ సౌందర్యం, సంప్రదాయాలను ప్రపంచ పటంలో ఉంచడానికి ఒక సువర్ణావకాశంగా భావిస్తోంది. ఐతే మిస్ వరల్డ్ పోటీల నిర్వహణ సందర్భంగా భద్రతపై కూడా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ వేడుకలు నిర్వహణ, పర్యటనలల్లో ప్రత్యేక భద్రత చర్యలు తీసుకోనున్నారు. ఇక ముగింపు వేడుకలు కూడా హైదరాబాద్ లోనే జరగనున్నాయి. మొత్తంగా తెలంగాణ చరిత్ర, పర్యాటకం, సంస్కృతిని ప్రపంచ వ్యాప్తం చేయడానికి ఈ పోటీల నిర్వహణ అవకాశంగా ఉండనుంది. టూరిజం, హోటల్ పరిశ్రమ, వాణిజ్య కార్యకలాపాలు లాభపడనున్నాయి. దీంతో రాష్ట్రానికి భవిష్యత్తులో మరిన్ని పెట్టుబడులు వచ్చే అవకాశాలు పెరుగుతాయని భావిస్తున్నారు.




# డిగ్రీ విద్యార్థులతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం..?



షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (మే6): ఇప్పటికే విద్యా సంవత్సరం ముగిసిందని పరీక్షలు పూర్తి కాకపోవడంతో విద్యార్థులు ఎలా ఉన్నత చదువులకు వెళ్లడం పోటీ పరీక్షలకు ఎలా సిద్ధం అవుతారని ఎస్ ఎఫ్ ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వడ్ల శ్రీకాంత్ అన్నారు. వారు మాట్లాడుతూ..
పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల కాకపోవడంతో ఫీజులు చెల్లించలేనిదే పరీక్షలు నిర్వహించమని ప్రైవేటు కాలేజీల యజమాన్యం చెప్పడంతో యూనివర్సిటీ పరిధిలో ఇప్పటికీ రెండు మూడు సార్లు పరీక్షలు వాయిదా పడ్డాయని, ప్రైవేటు కాలేజీల యజమాన్యంతో యూనివర్సిటీ అధికారులు చర్చలు జరిపి డిగ్రీ పరీక్షలు వెంటనే నిర్వహించాలని, ఇప్పటికే విద్యా సంవత్సరం ముగిసిందని పరీక్షలు పూర్తి కాకపోవడంతో విద్యార్థులు ఎలా ఉన్నత చదువులకు వెళ్లడం పోటీ పరీక్షలకు ప్రిపేర్ కావడం అవుతుందని ప్రశ్నించారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం విడాలని, వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు కాలేజీల యజమాన్యం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పట్టింపులకు పోకుండా పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. డిగ్రీ పరీక్షలు ఆలస్యం చేయకుండా వెంటనే నిర్వహించాలని లేకుంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు..

**డిగ్రీ విద్యార్థులతో చెలగాటమాడుతున్నరా..?**

విద్యార్థినిఆవేదన,తక్షణమే పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి, ఎస్ వి పి, పి జి డిగ్రీకళాశాల విద్యార్థిని, శ్వేత యాదవ్, అన్నారు. మాట్లాడుతూ..అయోమయంలో డిగ్రీ కళాశాల యజమాన్యాలు. రియంబర్స్మెంట్ రాకపోవడంతో నిరాశతో ఉన్నారని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా యూనివర్సిటీలలో డిగ్రీ పరీక్షలు వాయిదా వేసిన వాటిని తక్షణమే రీ షెడ్యూలు ప్రకటించి పరీక్షలు నిర్వహించాలి..శ్వేత యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల కాకపోవడంతో ఫీజులు చెల్లించలేనిదే పరీక్షలు



నిర్వహించమని ప్రైవేటు కాలేజీల యజమాన్యం చెప్పడంతో యూనివర్సిటీ పరిధిలో ఇప్పటికీ రెండు మూడు సార్లు పరీక్షలు వాయిదా పడ్డాయని, ప్రైవేటు కాలేజీల యజమాన్యంతో యూనివర్సిటీ అధికారులు చర్చలు జరిపి డిగ్రీ పరీక్షలు వెంటనే నిర్వహించాలని, ఇప్పటికే విద్యా సంవత్సరం ముగిసిందని పరీక్షలు పూర్తి కాకపోవడంతో విద్యార్థులు ఎలా ఉన్నత చదువులకు వెళ్లడం పోటీ పరీక్షలకు ప్రిపేర్ కావడం అవుతుందని శ్వేతా యాదవ్ డిగ్రీ విద్యార్థిని డిమాండ్ చేస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

## జన జాగరణ సమితి అధ్వర్యంలో జిల్లా ఎస్పీ ని శివశంకర్ పాటిల్



(సంగారెడ్డి
సంగారెడ్డి జిల్లాలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తానీ బంగ్లాదేశి, రోహింగ్యలను గుర్తించి వారిని వారి దేశాలకి పంపించాలని సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ కు జన జాగరణ సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జన జాగరణ సమితి ఉపాధ్యక్షుడు శివశంకర్ పాటిల్, ప్రధాన కార్యదర్శి సాయికిరణ్, విష్ణు, శివసాయి, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ వ్యాఖ్యల మర్మమేమిటీ?

**చంద్రబాబు బాటలోనే రేవంత్ రెడ్డి**

**ఏపీలోనూ ఇదే తరహా పరిస్థితి**

**అప్పులు తీర్చడానికే ఆదాయం సరిపోవడం లేదా?**

**రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఇరు నేతల వ్యాఖ్యలు**

సాయి సూర్య- తెలంగాణ డెస్క్:తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఎవరిని ఆదర్శంగా తీసుకొని పాలన సాగిస్తున్నారు? రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగులేదని పదేపదే చెప్పడం వెనుక ఆంతర్యం ఏమిటి? ఎన్నికల్లో హామీలు ఇచ్చి...ఇప్పుడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగులేదని చెప్పడం వెనుక కారణాలేంటి? సీఎం రేవంత్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు ఒకే బాటలో నడుస్తున్నారా? పక్కా వ్యూహం ప్రకారం జరుగుతున్నదేనా? తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ సమ్మెకు వెళ్తామంటోంది. టీజీఎస్ఆర్టీసీ సమ్మెకు దిగుతోంది. తమ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. ఈ క్రమంలో ఉద్యోగ సంఘాల తీరుపై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. దీంతో ఉద్యోగ సంఘాల నుంచి కూడా అంతే స్థాయిలో రియాక్షన్ వస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు తమను కించపరిచేలా ఉన్నాయంటున్నారు.ఇదిలా ఉంటే సీఎం రేవంత్ రెడ్డి గత కొంత కాలంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై బహిరంగంగా అనేక వ్యాఖ్యలు చేస్తూ వస్తున్నారు. ఆయనతో పాటు డిప్యూటీ సీఎం, మంత్రులు సైతం ఇదే వల్లే వేస్తున్నారు. రాష్ట్రంలో ఉన్న సంపద ప్రస్తుత పథకాలు, ఖర్చులకు సరిపోవడం లేదు, అప్పులు తీర్చడానికి ఆదాయం లేదని పదే పదే చెప్పడంతో..తమ వల్ల కాదనే చెప్పకనే చెప్తున్నారా అని ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రాష్ట్రంలో అధికారం కోసం ఎన్నికల్లో పార్టీ తరపున హామీలు ఇవ్వడం సహజం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అంచనా వేయకుండా హామీలు గుప్పించడం ఇప్పుడు ఇబ్బందికర పరిస్థితులకు దారి తీస్తోందనేది వాస్తవం. ఇది ఒక్క తెలంగాణలోనే కాదు, అనేక రాష్ట్రాల్లోనూ ఇదే పరిస్థితి ఉంది. ఇబ్బడిముబ్బడిగా హామీలు ఇవ్వడం ఆ తర్వాత చేతులెత్తేయడం షరామాములే అయ్యింది. ఈ తరహా తీరుకు చంద్రబాబు పెట్టింది పేరు అని అంటారు. ఏపీ సీఎంగా ఉన్న చంద్రబాబు గతంలోనే ఇలానే హామీలు గుప్పించి..అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగులేదని...ఇచ్చిన హామీల అమలు మరిచిపోయారు. తాజా ఏడాది క్రితం అధికారంలోకి వచ్చే ముందు కూడా చంద్రబాబు, టీడీపీ పార్టీ ఇష్టానుసారం హామీలు ఇచ్చింది. సంక్షేమ పథకాల పేరిట నోటికొచ్చినంత ప్రకటించారు. తీరా ఇప్పుడు చూస్తే..అసలు హామీల అమలు దెవుడెరుగు... ఆ ఉసే లేదు అని అక్కడి ప్రజలు అంటున్నారు.

**చంద్రబాబు కూడా ఇదే పద్దతి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగులేదని..చంద్రబాబుకు ముందే అవగాహన ఉంది. ఏపీ సీఎంగా జగన్ ఉన్నప్పుడు రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తున్నారని చంద్రబాబు విమర్శించారు. వాటన్నింటిని పక్కనపెట్టి అధికారం కోసం బాబు హామీలు ఇచ్చారు. కానీ అధికారంలోకి వచ్చాక వాటి అమలుపై చేతులెత్తేశారు.

**ఒకే బాటలో చంద్రబాబు-రేవంత్**

ఏపీ సీఎం చంద్రబాబు అనేక సందర్భాల్లో మాట్లాడుతూ...రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగులేదు.. పథకాల అమలు కష్టతరం అని వ్యాఖ్యానించారు. రాష్ట్రాన్ని నడపడం కోసం అప్పులు చేయాల్సి వస్తోందని అన్నారు. కేంద్రం సహాకారం తీసుకుంటున్నట్టు వెల్లడించారు. ఇప్పుడు రేవంత్ అంతకంటే ఒక అడుగు ముందుకేసి కీలక వ్యాఖ్యలు చేయడం చర్చనీయాంశం అయ్యింది. తనను కోసినా ఒక్క రూపాయి లేదన్నారు రేవంత్ రెడ్డి. అప్పులు పుట్టడం లేదు, దొంగల్ల చూస్తున్నారు. ఉన్న వాటి అమలుకే ఆదాయం సరిపోవడం లేదనే అచ్చు చంద్రబాబు తరహాలో మాట్లాడారని విశ్లేషకులు అంటున్నారు. చంద్రబాబు బాటలో రేవంత్ రెడ్డి పాలన సాగిస్తున్నారా అనే చర్చ జరుగుతోంది. మొత్తంగా చంద్రబాబు, రేవంత్ రెడ్డి కలిసి పక్కా వ్యూహంతోనే తెలుగు రాష్ట్రాల్లో పాలన సాగిస్తున్నారని చెప్పకనే చెప్తున్నారని విశ్లేషకులు అంటున్నారు.



# సీఎం వ్యాఖ్యలపై ప్రతిపక్ష పార్టీల నేతల స్పందన





## తెలంగాణ ప్రతిష్ఠ దెబ్బతినేలా సీఎం మాట్లాడితే సహించేది లేదు: కేటీఆర్

## ఎన్నికలప్పుడు కేసీఆర్ చెప్పిన మాటలు నేడు అక్షరసత్యాలయ్యాయి: కేటీఆర్

## ముఖ్యమంత్రే రాష్ట్రం దివాలా తీసిందని పేర్కొనడం సరికాదు: బండి సంజయ్

## తెలంగాణ ఎన్నడూ పేద రాష్ట్రం కాదు: ఈటల రాజేందర్

## రాష్ట్ర ప్రజలకు వాస్తవాలు తెలియాలన్నదే మా ఆలోచన: మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి





సాయి సూర్య-తెలంగాణ డెస్క్:
తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారాయి. ఉద్యోగ సంఘాలు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రజల ముందు ఉంచడం ప్రతిపక్ష పార్టీలకు అస్త్రంగా మారింది. దీంతో ఇదే అదనుగా విమర్శనాస్త్రాలు ఎక్కుపెట్టాయి. ఐతే విపక్షాల విమర్శలకు మంత్రులు కూడా అదే రేంజ్‌లో కౌంటర్లు ఇస్తున్నారు.తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగులు, ఆర్టీసీ కార్మికుల సమ్మె అంశం ఇప్పుడు రాజకీయంగా హాట్ టాపిక్‌గా మారింది. తమ సమస్యలు పరిష్కరించాలని, డిమాండ్లు నెరవేర్చాలని, ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ఉద్యోగులు, ఆర్టీసీ కార్మికులపై చేసిన వ్యాఖ్యల పట్ల ప్రతిపక్ష పార్టీల నేతలు తీవ్రంగా స్పందించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ముఖ్యమంత్రి తీరు రాష్ట్ర భవిష్యత్‌కు ప్రశ్నార్థకంగా మారాయని విమర్శించారు. తెలంగాణ ప్రతిష్ఠ దెబ్బతినేలా సీఎం మాట్లాడితే సహించేది లేదన్నారు. ఎన్నికలప్పుడు కేసీఆర్ చెప్పిన మాటలు నేడు అక్షరసత్యాలయ్యాయని కేటీఆర్ అన్నారు.
బీజేపీ నేతలు కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ ఈటల రాజేందర్ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఖండించారు. రాష్ట్రానికి పెద్దగా భావించే ముఖ్యమంత్రే రాష్ట్రం దివాలా తీసిందని పేర్కొనడం సరికాదని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. కేంద్రమంత్రులు అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని సీఎం చెప్పడం అసత్యమన్నారు. తెలంగాణ ఎన్నడూ పేద రాష్ట్రం కాదని.. నాయకులు వెనుకబడేసిన ప్రాంతమని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని సీఎం ధ్వంసం చేస్తున్నారని విమర్శించారు. కేంద్రం పంపిణీ చేసే పన్నుల ఆదాయం కూడా క్రమంగా పెరుగుతోందని ఈటల రాజేందర్ వివరించారు.ప్రతిపక్ష నేతల విమర్శలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కౌంటర్ ఇచ్చారు. రాష్ట్ర ప్రజలకు వాస్తవాలు తెలియాలన్నదే తమ ఆలోచన అని అన్నారు. అప్పులపై వాస్తవాలను అసెంబ్లీలో ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క లెక్కలతో సహా వివరించారని తెలిపారు. ప్రతిపక్ష పార్టీ నేతలు ప్రభుత్వంపై చేస్తున్న అసత్య ప్రచారాలను ఎప్పటికప్పుడు ప్రజలు గమనిస్తూనే ఉన్నారని మంత్రి పొంగులేటి అన్నారు. తెరిచిన పుస్తకం ఇందిరమ్మ ప్రభుత్వమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉద్ఘాటించారు.

# శ్రీరామ్ సేవక్ ఆధ్వర్యంలో వేముల కిరణ్ కుమార్ సహకారంతో మజ్జిగ పంపిణీ








గుడ్లూరు, సాయి సూర్య
గుడ్లూరు మండల కేంద్రంలో బస్టాండ్ సెంటర్లో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నేత్రపురి శ్రీరామ సేవక్ అధ్యక్షతన ఆర్యవైశ్యులు ఆధ్వర్యంలో గుడ్లూరు వాస్తవ్యులు కీర్తిశేషులు వస్త్ర వ్యాపారి వేముల బాబురావు పెద్ద కుమారుడు వేముల కిరణ్ కుమార్ సహకారంతో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం జరిగింది, ముందుగా కిరణ్ కుమార్ వారి కుటుంబ సభ్యులు ఈ ఉచిత మజ్జిగను స్వయంగా వారే బస్టాండ్ లో ఉన్న ప్రయాణికులకు అలాగే పాదచారులకు బస్సులలో ప్రయాణించే ప్రయాణికులకు అందించారు. ఈ సందర్భంగా నేత్రపురి శ్రీరామ సేవక్ కార్యనిర్వాహకులు ఇన్నమూరి. సుధాకర్ గారు మాట్లాడుతూ దాతల సహకారంతో చల్లని మంచినీరు చలివేంద్రం మరియు చల్లని మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేస్తున్నామని వేసవికాలం ఎండలు ఎక్కువగా కాస్తున్న వేళలో ఈ చల్లని మంచినీరు మజ్జిగ అందరికీ అందించి వారి దాహార్తిని తీర్చే కార్యక్రమం మేము చేస్తున్నందుకు మాకు ఎంతో సంతోషంగా ఉందని దాతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఈ వేసవికాలం అంతా పూర్తి చేస్తామని తెలియజేశారు. ఇలాంటి మంచి కార్యక్రమాలకు సహకరించే దాతలు అందరిని ఆ సీతారామాంజనేయ స్వామి మరియు పార్వతీ సమేత నీలకంఠేశ్వర స్వామి చల్లగా చూడాలని ప్రార్థిస్తున్నామని తెలియజేశారు. అలాగే ప్రతిరోజు ఉచిత కూలింగ్ మంచినీటి సౌకర్యం అందుబాటులో ఉంటుందని అలాగే. ఈ మజ్జిగ మరియు మంచినీరు పంపిణీ కార్యక్రమానికి ఒక రోజుకి 1100/ రూపాయలు అవుతుందని ఎవరైనా దాతలు ఇవ్వాలి అనుకుంటే మాకు 9949628842, 9866625600 ఫోన్ చేయవలసిందిగా కోరుతున్నామని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో నేత్రపురి శ్రీరామసేవక్ కార్యనిర్వాహకులు ఇన్నమూరి ప్రమీల సుధాకర్ , ఇన్నమూరి గరటయ్య ,అలాగే ఆర్యవైశ్య పెద్దలు తుమ్మలపెంట. కొండయ్య శెట్టి ,ఆమరా మాల్యాద్రి , వెల్లంపల్లి బ్రహ్మయ్య ఆర్యవైశ్య యూత్ అచ్యుతమణి, కొత్తూరి. అనీష్, గుర్రం శశిధర్, పాజర్ల బ్రహ్మయ్య, వేముల కిరణ్ కుమార్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# కిషోరి వికాసం వేసవికాలం ఋతుక్రమం పరిశుభ్రత

ఉలవపాడు, సాయి సూర్య మే :-06
ఉలవపాడు మండలం కరేడు సెక్టార్ లోని ఆత్మకూరు పంచాయతీ ఆత్మకూరు. 1, అంగన్వాడి కేంద్రం నందు 11ь18 సంవత్సరాల కిషోరి బాలికలకు ఋతుక్రమం -పరిశుభ్రత, రుతుస్రావం -అపోహలు వ్యక్తిగత శుభ్రత, ఆరోగ్యవంతమైన కుటుంబానికి, ఆరోగ్యవంతమైన తల్లి, కౌమార బాల బాలికలకు ప్రత్యేక వైద్యశాలలు మరియు ప్రతి బాలిక మహిళ ఋతుక్రమంలో పాటించవలసిన జాగ్రత్తలు పరిశు భ్రత శానిటర్ పాడ్స్ ఉపయోగం గురించి సూపర్వైజర్ ఎం నాగలక్ష్మి, కిషోరి బాలికలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆత్మకూర్ సర్పంచ్ నీలం గోవిందమ్మ, అనూష, రవణమ్మ ఎం ఎస్ కె, అంగన్వాడి కార్యకర్తలు. ఇంద్రావతి,వెంకట్రత్నం, సుజాత, శేషమ్మ, తల్లులు కిషోరి బాలికలు పాల్గొన్నారు. అలాగే మండలంలోని వీరేపల్లి సెక్టర్ చాగల్లు- 3 అంగన్వాడి కేంద్రంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ. కిషోరి బాలికలకు ఋతుస్రావం సమయంలో వ్యక్తిగత పరిశుభ్రత లు ఎలా పాటించాలో తెలియజేశారు. కాటన్ బట్టలను. వాడాలని లేనిచో ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని. కిషోరి బాలికలకు వీడియో రూపంలో చూపించడం జరిగింది. మహిళా పోలీస్ ఎన్. మాధురి కౌమార దశలో ఉన్న వారికి నెలవారి ఋతుక్రమ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు ప్రతిరోజు స్నానం చేయాలని శుభ్రతను పాటించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఏ. విజయలక్ష్మి,ఎన్. మాధురి, అంగన్వాడి కార్యకర్తలు, నాగమణి, మాధవి, లలిత, కిషోరి బాలికలు, తల్లులు, పాల్గొన్నారు.







# రాళ్లపాడు కిషోర్ వికాసం బి వేసవి కాలం సెలవులు

సాయి సూర్య గుడ్లూరు,
కిషోర్ వికాసం- వేసవికాలం సెలవుల్లో భాగంగా గుడ్లూరు మండలంలోని గుడ్లూరు సెక్టార్ టు లోని రాళ్లపాడు గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సూపర్వైజర్ కామేశ్వరి మాట్లాడుతూ కిషోర్ బాలికలు వ్యక్తిగత శుభ్రతను ఏ విధంగా పాటించాలి అని. వారు నెలవారి రుతుక్రమ సమయంలో పడే ఇబ్బందుల గురించి .తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి తెలియపరచడం జరిగింది. ఋతుక్రమ సమయాలలో కాటన్ గుడ్డలను ఉపయోగించాలని వాటిని తిరిగి వాడేవారు శుభ్రపరచుకొని వాడాలని వ్యక్తిగత శుభ్రతను తప్పకుండా పాటించాలని లేకపోతే కిషోర్ బాలికలకు ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశాలు మెండుగా ఉంటాయని. కిషోర్ బాలికలకు సూచనలు చేశారు. అలాగే కౌమార దశలో ఉన్నవారికి కూడా నెలవారి ఋత క్రమ సమయంలో. తీసుకోవాల్సిన జాగ్రత్తలను వ్యక్తిగత శుభ్రతను. అలాగే ఆ సమయంలో దుర్వాసన రాకుండా క్రమం తప్పకుండా స్నానం చేయాలని శుభ్రతను పాటించాలని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కామేశ్వరి. అంగన్వాడీ టీచర్ గీత. కిషోర్ బాలికలు. పాల్గొన్నారు

# ఉద్యోగులకు ఉచిత వైద్య సేవలు..

(ఆలమూరు, సాయి సూర్య ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించడం అభినందనీయమని ఆలమూరు ఎంపీడీవో ఏ రాజు అన్నారు. ఆలమూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్థానిక ఉద్యోగులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. రాజమండ్రికి చెందిన శ్రీ భాను తేజస్ మల్టీ స్పెషాలిటీస్ హాస్పిటల్, రేవతి హాస్పిటల్, డాక్టర్ మోహన్ దయాబెటిక్ హాస్పిటల్, గౌతమి నేత్రాలయం, రమా దంత వైద్యశాల హాస్పటల్లకు చెందిన వైద్యులు పాల్గొని పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో షుగర్,బిపి, ఉదరము,ఎముకలు, కంటికి సంబంధించిన వైద్య సేవలు అందించి ఉచిత మందులు పంపిణీ చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లోని విధులు నిర్వహిస్తున్న సుమారు 152 మంది ఉద్యోగులు పాల్గొని ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దీపక్, డాక్టర్ పవన్, డాక్టర్ మోహన్, డాక్టర్ విజయ పాల్గొన్నారు.

## నేడు ఎం పి డి ఓ కార్యాలయం నందు సర్వసభ్య సమావేశం

## -ఎం పి డి ఓ, ఎన్. విజయ

ఉలవపాడు, సాయి సూర్య
ఉలవపాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఎం పి పి వాయిల మస్తానమ్మ అధ్యక్షతన మధ్యాహ్నం రెండు గంటలకు సర్వసభ్య సమావేశం జరుగును. అధికారులందరూ సమగ్ర నివేదికతో అందరూ తప్పకుండా హాజరు కాగలరు కనుక ఈ కార్యక్రమమునకు మండల అధికారులు, మండల కోఆప్షన్ సభ్యులు, ఎంపీటీసీలు, పంచాయతీ సర్పంచులు, కార్యదర్శులు. తప్పక హాజరు కాగలరు. అదేవిధంగా మండలంలోని మండల అధికారులు అందరూ వారి వారి శాఖలకు సంబంధించిన నివేదికను తీసుకొని సమావేశంలో హాజరు కాగలరని ఎంపీడీవో ఎన్.విజయ ఒక ప్రకటన లో తెలియజేశారు.